క్లుప్తంగా

గ్రామ సభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయాలి

భువనగిరిటౌన్ : గ్రామ సభల్లోనే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యుడు సిలువేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య, మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, కళ్లెం లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభల్లోనే ఎంపిక చేయాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్‌చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేసి రాజకీయ జోక్యం లేకుండా గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. సీపీఎం నాయకులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య తదితరులు ఉన్నారు.

పాల క్యాన్ల పంపిణీ

ఆలేరురూరల్ : ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో సురభి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మామిడాల సోమయ్య శుక్రవారం 30మంది రైతులకు పాల క్యాన్లను పంపిణీ చేశారు. అనంతరం సురభి పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల శీతలీకరణ కేంద్ర మేనేజర్ కృష్ణ చైతన్య, బత్తుల నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో వసతులు కల్పించాలి



వంట గదిని పరిశీలిస్తున్న పీవైఎల్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులు కల్పించాలని పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. శుక్రవారం మండలంలోని దేశ్‌ముఖిలోని గురుకుల పాఠశాలలో పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. పాఠశాలలో గల వసతులు, భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, మోతిలాల్, సతీష్, వెంకటేశ్వర్లు, పోతగల్ల నర్సింహ, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చౌటుప్పల్ రూరల్: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్సై కె.యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిబాయి, పంతంగి గ్రామాల్లో దొంగతనాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

వాహనాల తనిఖీ

భువనగిరిటౌన్ : పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సరైన ధ్రువ పత్రాలు, నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

భువనగిరి : నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన యాట మల్లేష్ ఆగస్టు 5న భువనగిరిలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయం అమ్మవారి దర్శనం కోసంవచ్చి తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. అదే రోజు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ యాప్‌ను ఉపయోగించి సెల్‌ఫోన్‌ను ఇటీవల గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సంతోష్‌కుమార్ శుక్రవారం బాధితుడిని స్టేషన్‌కు పిలిపించి సెల్‌ఫోన్‌ను అందజేశారు. ఆయన వెంట కానిస్టేబుల్ చెన్న కేశవులు, సిబ్బంది ఉన్నారు.



బాధితుడికి సెల్ ఫోన్ అందజేస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

పంచాయతీ భవనాలు పూర్తయ్యేనా!

- బండకొత్తపల్లి, పాచిల్లలో నిధుల కొరతతో నిలిచిన పనులు
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలు
- అరకొర వసతులతో ఇబ్బందులు



పాచిల్లలో అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనం

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి, పాచిల్ల గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పనులు నిలిచి ఏడాది గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మండలంలో 20 గ్రామ పంచాయతీలుండగా వీటిలో మూడు గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేవు. అయితే గత ప్రభుత్వం బండకొత్తపల్లి, పాచిల్ల పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది. ఒక్కో భవనానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు కాగా స్లాబ్ వరకు పనులు సైతం పూర్తయ్యాయి. నిధుల కొరత కారణంగా మిగతా పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో మూగజీవాలకు నిలయాలు మారుతున్నాయి.

అద్దె భవనాల్లో గ్రామ పాలన..

మండలంలోని బండకొత్తపల్లి, పాచిల్ల, బూర్జుబావి గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేవు. దీంతో పంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి. గ్రామ సభలు, సమావేశాలు నిర్వహించేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అధికారులు, ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని.. అసంపూర్తిగా మిగిలిపోయిన పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

నిధులు విడుదల చేయాలి

మా గ్రామ పంచాయతీకి పక్కా భవనం లేకపోవడంతో అద్దె భవనంలో కొనసాగుతుంది. గ్రామంలో నిలిచిపోయిన పంచాయతీ భవన పనులకు నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాం.

– అత్తి భాస్కర్, ఉప సర్పంచ్,పాచిల్ల

కనులపండువగా సహస్ర కలశాభిషేకం



హోమం నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 19వ మండల పూజ మహోత్సవంలో భాగంగా శుక్రవారం 1246 కలశాలతో అయ్యప్ప స్వామికి సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో సుదర్శన హోమం, పుష్పాభిషేకం, పూర్ణాహుతి, ధ్వజరోహణం, మైసి సంహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మాయ దశరథ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కౌన్సిలర్ రత్నపురం బలరాం,ఇరుకుల రామకృష్ణ, బెలిదే వెంకటేశం, దిడ్డి సత్యం,శ్యాంసుందర్, చీకటి మల్లరాములు, పాలకూర్తి వేణుమాదవ్, నాగభూషనం, చింత రవి, చందా మహేందర్ గుప్తా పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

రామన్నపేట : స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలని సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, కల్లూరి నాగేష్, కందుల హన్మంత్, సోములు, గన్నెబోయిన విజయ భాస్కర్, ఉపేందర్, ఎండీ రశీద్, వేముల సైదులు, శ్రీనివాస్, నాగేష్, పులి భిక్షం, మునుకుంట్ల లెనిన్, వెంకటేశ్వర్లు, అంజయ్య, నోముల రమేష్, కూనూరు మల్లేశం, ప్రసాద్, కొమ్ము అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



చౌటుప్పల్ రూరల్ : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు



రామన్నపేట : సమ్మెలో పాల్గొని మాట్లాడుతున్న కల్లూరి మల్లేశం

చౌటుప్పల్ రూరల్: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ పాషా అన్నారు. తమ సమస్యలు పరిష్కారం కోసం పంచాయతీ కార్మికులు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమూలం నందీశ్వర్, మాంద్ర శ్రీను, కార్యదర్శి గుడ్డేటి పాపయ్య, రొడ్డ రమేష్, నర్సింహ, సుగుణమ్మ, వెంకటేష్, సుజాత, మారెమ్మ పాల్గొన్నారు.

రామన్నపేట : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లాకార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం రామన్నపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, కార్యదర్శి నకిరేకంటి రాము, మహిళాకన్వీనర్ మంచాల రేణుక, ఉప్పునూతల నర్సింహ, ముక్కర్ల లక్ష్మమ్మ, బాషబోయిన మత్స్యగిరి, లక్ష్మమ్మ, సాలయ్య, గాదె యాదమ్మ, కవిత, యాదమ్మ, బూడిద ముత్తయ్య, చిత్రకంటి శోభ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్మికులు నోముల స్వామి, కూరెల్ల కిష్టయ్య, చింతల స్వామి, పత్తెపురం కిష్టయ్య, తాల్లపెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పంచాయతీ కార్మికుల పెండింగ్‌వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు డిమాండ్‌చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు సలీం, బాబు, స్వామి, దుర్గయ్య, జంగమ్మ, శంకరు, శైలజ, గంగయ్య, శ్రీశైలం, ఇస్తారి, శారద పాల్గొన్నారు.

బొమ్మలరామారం: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అంతకు ముందు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీపతి బాల్‌రాజ్, కొండమడుగు భాలయ్య, గంగోజి లక్ష్మీకాంత, అమీర్ అలీ, ఎల్లమ్మ, జహంగీర్,సత్తయ్య, యాదగిరి, ప్యారారం వెంకటేష్, బాలమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన



భూదాన్‌పోచంపల్లి: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్‌లు

భూదాన్‌పోచంపల్లి: పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు శుక్రవారం పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ బిల్లులు సకాలంలో రాకపోవడంతో వడ్డీల భారంతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించిన తరువాతనే గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మన్నె పద్మారెడ్డి, గోడళ్ల ప్రభాకర్, మట్ట బాలమణి సుదర్శన్, యాకరి రేణుక నర్సింగ్‌రావు, రమావత్ రాములునాయక్, నోముల ఎల్లారెడ్డి, వస్పరి పారిజాత మహేశ్, మాజీ వార్డుసభ్యుడు పర్సమోని జ్యోతిలక్ష్మి సత్తయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బక్క రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చేట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు తాజా మాజీ సర్పంచ్‌లు అప్పులు చేసి మరీ ఖర్చుపెట్టారని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల కోసం చేసిన అప్పులు తీర్చలేక సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కోటగిరి పాండరి, బాకీ రామ్‌చంద్రయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

రాజాపేట : పెండింగ్‌లో ఉన్న తమ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచులు శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బూర్గు భాగ్యమ్మ, నాగిర్తి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

షాదీఖానాకు నిధులు కేటాయించాలి



ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : ఎలిమినేటి మాధవరెడ్డి షాదీఖానా అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్‌కె. కరీంలాల్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. అనంతరం పట్టణంలో శిథిలావస్థకు చేరిన షాదీఖానా భవనం పరిస్థితిని వివరించారు. షాదీఖానా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కాగా ఆధునిక హంగులతో షాదీఖానా నిర్మిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, షాదీఖానా మాజీ చైర్మన్ ఎండీ.ఎజాస్‌పాషా, డైరెక్టర్లు ఖమ్రుద్దీన్, జహీర్, షారూఖ్, మైనార్టీ నాయకుడు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకరించాలని వినతి

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామంలోని శివాలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఆలయాల నూతన కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ముద్దసాని లక్ష్మారెడ్డి, ముద్దసాని జయసింహ రెడ్డి, ముద్దసాని మంజుల, జడిగే వెంకన్న, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, సామ రాంరెడ్డి, ముద్దసాని రాంచంద్రారెడ్డి, మామిడి సత్తి రెడ్డి, పబ్బు ఎల్లయ్య, అంజిరెడ్డి పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

బొమ్మలరామారం : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని మైలారం గ్రామంలో సీపీఐ జెండాను విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర గల పార్టీ సీపీఐదేనన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు భారతమ్మ, అంజయ్య, శ్రీకాంత్, ఆగమయ్య, మాధవి, చిట్టి, ప్రియాంక, పెంటయ్య పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి



భూదాన్‌పోచంపల్లి: మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుర్కపల్లిలో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



మోత్కూరు: మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



యాదగిరిగుట్టలో..



చౌటుప్పల్ : మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పచ్చిపట్ల శివారాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రావి కిరణ్‌కుమార్ రెడ్డి, సత్యనారాయణగౌడ్, ప్రశాంత్, నరేష్, నరేందర్‌గౌడ్, సుర్వి మహేష్, శివకుమార్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ పట్టణ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు.

మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటు

యాదగిరిగుట్ట(తుర్కపల్లి): మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, నాయకులు శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట: భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ శుక్రవారం కాంగ్రెస్, సీపీఐ ఆధ్వర్యంలో వేర్వేరుగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి మహేందర్, పేరబోయిన పెంటయ్య, యగిరి బాలకిషన్, పేరబోయిన బంగారు, రాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, నాయకులు గోపగాని రాజు, అనంతుల నర్సింహ, పబ్బాల స్వామి, భిక్షపతిగౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్, తోట శ్రీనివాస్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మెరుగు శశికళ, వెంకటేశ్, పాక జంగయ్య, మశ్చేందర్,మక్తాల రమేశ్, రామాంజనేయులు, రాజు, సుధాకర్‌రెడ్డి, జయసూర్య, మహేశ్, మహేందర్, స్వరూప, రెవెల్లి యాదయ్య, బాలెం మల్లేశ్, కావ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భారత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు , మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ పబ్బు రాజు, బ్లాక్ కాంగ్రెస్, మున్సిపల్, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, బోయ దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, నాయకులు సంజయ్‌బాబు, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, యాదగిరి, శ్రీనాథ్, శ్రీహరి, అచ్చయ్య పాల్గొన్నారు. చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ , జిల్లా రమేష్, పడమటి మహిపాల్‌రెడ్డి, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, పిట్టల భిక్షమయ్య, ఎండీ.ఖయ్యూం, జంగయ్య, రాఘవేందర్, భరత్‌చంద్ర పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పంతంగి గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోయ అంబేద్కర్, నాయకులు కడగంచి జనార్దన్, జాజుల అంజయ్య, బోయ యాదయ్య, భీమిడి దయానందరెడ్డి, మాదగోని అంజయ్య, రొడ్డ గణేష్, బోయ ఆనంద్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ఎ.ఎజాజ్, వెంకటేశ్వరరాజు, నీలం పద్మ, ముదిగొండ శ్రీకాంత్, విజయ్‌కుమార్, జైనుద్దీన్, నీలం వెంకటస్వామి, పోర్లళ్ల సతీష్, ఆలేటి అనీల్, సంతోష్, మల్లెల శ్రీకాంత్, ఆంజనేయులు, కూళ్ల నర్సింహులు, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నుతి రమేష్, కుంభం వెంకట పాపి రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, గుండు దానయ్య, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ, ఉలిపె మల్లేశం, వరుణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, పోతగాని మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, సిద్దులు, పైళ్ల దామోదర్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో శుక్రవారం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండీ నాజర్, జెల్ల వెంకటేశం, కె.అబ్రహంకుమార్, ఎండీ బషీరుద్దౌలా, పూస బాలనర్సింహ, పెద్దగోని వెంకటేశం, ఎండీ అక్రం, మోటె రమేష్, కోట సుధాకర్, రాపోలు రాజశేఖర్, గురుకు శివ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ.షర్ఫోద్దీన్, దశరథ గుప్తా, చిందం ప్రకాష్, దార సైదులు, అయిలయ్య, బింగి నగేష్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పోట్ల్ల శ్యామ్‌గౌడ్, మల్లగారి శ్రీనివాస్, గోళి నరేందర్‌రెడ్డి, బస్వయ్య, అచ్చయ్యగౌడ్ వెంకటేశ్‌గౌడ్, బెండ ప్రవీణ్, ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతూ శుక్రవారం బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, నెమిల మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్, పెంటయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, సురేందర్, వీరేషం, పాండు, ఉప్పలయ్య గౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ.సమీర్, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, జయశ్రీ, లక్ష్మణాచారి, బయ్యని రాజు, కూరెళ్ల శ్రీరాములు, సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య, రవి, శేఖరాచారి, కురుమిల్ల రాములు, మునీరోద్దిన్ పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో..

బీసీ రిజర్వేషన్ సాధన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నోముల రమేష్, కోమటి జనార్దన్, బోడ దేవస్వామి, సురేష్‌చారి, బిరుదు శ్రీను, లక్ష్మణ్, లింగయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

తహసీల్దార్ కార్యాలయం వద్ద మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపంగా జాతీయ పతాకాన్ని అవనతం చేశారు. ఈ సందర్భంగా మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి తహసీల్దార్ డి.రాం ప్రసాద్ నివాళులర్పించారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, సోమయ్య, రేఖల సోమయ్య, వల్లంభట్ల రవీందర్, గూడెపు పాండు, బొమ్మగాని లక్ష్మయ్య, కడారి రమేష్, రమేష్, నాగరాజు, రాజేష్,గూడేపు బాబు,మారిశెట్టి మల్లేష్, రాజశేఖర్,షకీల్, వెంకటేష్ నాగరాజు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న ర్యాకల శ్రీనివాస్

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన మావురం సత్తయ్య మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పరామర్శించి రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బోమ్మారపు బాలరాజు, మాజీ వార్డు సభ్యుడు గంజి సందీప్‌కుమార్, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌కే షరీఫ్ రాంపల్లి అనిల్, మావురం సతీష్, సంఘం కొండల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని ఎంబావి గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ షేక్ జమాల తల్లి షేక్ సకినాబీ ఇటీవల మృతిచెందారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు పచ్చిపట్ల శివరాజుగౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ రావి కిరణ్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గుండాల సత్యనారాయణగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బొక్క సరేందర్ రెడ్డి, నాయకులు గాదె శంకర్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన చిన్నారి సుక్క తన్వీకి మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసీని శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయ అంబేద్కర్, జనార్దన్, గణేష్, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా అవనతం

భువనగిరిటౌన్ : మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపసూచకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న జాతీయ జెండాలను అవనతం చేశారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో, భువనగిరి పెద్ద చెరువు వద్ద, మున్సిపాలిటీ కార్యాలయంపై జాతీయ పతాకాలను అవనతం చేశారు.



కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని అవనతం చేసిన అధికారులు